[EthicsPoint గురించి](#)

[రిపోర్టింగ్ - జనరల్](#)

[భద్రత & గోప్యతను రిపోర్టింగ్ చేస్తోంది](#)

[చిట్కాలు & ఉత్తమ ఆచరణలు](#)

# EthicsPoint గురించి

**EthicsPoint అంటే ఏమిటి?**

EthicsPoint అనేది పనిస్థలంలో సానుకూల పని వాతావరణాన్ని కల్పిస్తూనే వంచన, వేధింపు మరియు ఇతర దుష్ప్రవర్తనలను పరిష్కరించడంలో యాజమాన్యం, ఉద్యోగులు కలిసి పనిచేయడంలో తోడ్పడటానికి NAVEX Global ద్వారా రూపొందించబడిన ఒక సమగ్రమైన మరియు విశ్వసనీయమైన రిపోర్టింగ్ పరికరం,

**EthicsPoint వంటి సిస్టమ్ మనకు ఎందుకు అవసరం?**

- మా ఉద్యోగులు మా అత్యంత ముఖ్యమైన సంపద అని మేము విశ్వసిస్తుంటాము. కమ్యూనికేషన్ యొక్క బహిరంగ చానెల్స్‌ను రూపొందించడం ద్వారా, మేము సానుకూల పని వాతావరణాన్ని మరియు గరిష్ట ఉత్పాదకతను ప్రోత్సహించగలము.
- అకౌంటింగ్ మరియు ఆడిటింగ్ వంచనను నేరుగా ఆడిట్ కమిటీతో చర్చించేందుకోసం ఏకగ్రీవంగా రిపోర్ట్ చేసే వాహకాన్ని పొందడానికి బహిరంగంగా వాణిజ్యం చేసే కంపెనీలు చట్టరీత్యా అవసరం.
- సమగ్ర సంస్కృతిని పోషించేందుకు మరియు నైతిక నిర్ణయాలు తీసుకోవడంలో మా ఇతర ప్రయత్నాలను ఒక సమర్థ రిపోర్టింగ్ వ్యవస్థ ద్విగుణీకృతం చేస్తుంది.

# రిపోర్టింగ్ - జనరల్

### నేను ఇంటర్నెట్ లేదా టెలిఫోన్ ఉపయోగించి రిపోర్ట్ చేయవచ్చా?

అవును  EthicsPointతో, మీరు టెలిఫోన్ లేదా ఇంటర్నెట్ ద్వారా ఒక విశ్వసనీయమైన, పేరు లేని రిపోర్ట్‌ను ఫైల్ చేయగల సమర్ధతను కలిగివుంటారు.

### నేను ఏ రకం పరిస్థితులను రిపోర్ట్ చేయాలి?

EthicsPoint వ్యవస్థ మేము ప్రకటించిన ప్రవర్తనా నియమావళి యొక్క ఏ ఉల్లంఘనను లేదా మీకు ఏర్పడిన ఇతర సమస్యలను రిపోర్ట్ చేయడానికి ఉద్యోగులకోసం రూపొందించబడినది.

### నేను ఉల్లంఘనను చూసినట్లయితే, దాన్ని నా మేనేజర్, సెక్యూరిటీ, లేక మానవ వనరులకు రిపోర్ట్ చేసి దానితో వారు వ్యవహరించేటట్లు చేయవచ్చా?

మీరు విశ్వసిస్తున్న ఏదైనా  ప్రవర్తన మా ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘిస్తున్నట్లు మీరు భావిస్తున్నట్లయితే, దాన్ని మీరు రిపోర్ట్ చేస్తారని మేము భావిస్తున్నాము. సాధారణంగానే, ఎలాంటి సమస్యలనైనా మీరు మీ ప్రత్యక్ష మేనేజర్‌లేదా మా యాజమాన్య బృందంలోని ఇతర సభ్యుల ముందుకు తీసుకుపోవాలి. ఏదేమైనా, ఈ పద్ధతిలో సమస్యను రిపోర్ట్ చేయడానికి మీకు సౌకర్యవంతంగా లేని పరిస్థితులు ఉండవచ్చని మేము గుర్తిస్తున్నాము. అలాంటి పరిస్థితుల కోసమే మేము EthicsPointతో భాగస్వాములమయ్యాము. సమాచారాన్ని మీ వద్దే ఉంచుకోకుండా మీరు పేరు లేకుండానే మాకు రిపోర్ట్ చేయాలని మేం భావిస్తున్నాము,

### నేను తెలుసుకున్నది నేను ఎందుకు రిపోర్ట్ చేయాలి? దీంట్లో నాకు లభించేదేమిటి?

మనందరం ఒక సానుకూల వాతావరణంలో పనిచేసే హక్కు కలిగి ఉన్నాము మరియు ఆ హక్కు నైతిక పద్ధతిలో బాధ్యతాయుతంగా వ్యవహరించడం ద్వారా వస్తుంది మరియు ఎవరైనా సరిగా వ్యవహరించకపోతే దాన్ని సరైన వ్యక్తులు తెలుసుకునేలా చేయడం ద్వారా వస్తుంది. కలిసి పనిచేయడం ద్వారా, మనం ఒక ఆరోగ్యకరమైన మరియు ఉత్పాదకతా వాతావరణాన్ని కొనసాగించగలము. కార్పొరేట్ దుష్ప్రవర్తన మొత్తం కంపెనీ జీవనవిధానాన్నే దెబ్బ తీస్తుంది.

## యాజమాన్యం నిజంగానే నేను రిపోర్ట్ చేయాలని కోరుకుంటోందా?

మేము తప్పక అలా చేస్తాము. నిజానికి, మాకు మీరు రిపోర్ట్ చేయవలసిన అవసరముంది. మన కంపెనీలో మంచిగానూ మరియు చెడ్డగానూ ఏం జరుగుతోందో మీకు తెలుసు. ఆందోళనకు కారణమయ్యే కార్యకలాపం గురించిన ప్రారంభ జ్ఞానం మీవద్ద ఉండవచ్చు. మీ రిపోర్టింగ్ అనేది కంపెనీపై మన ప్రజలపై ప్రతికూల ప్రభావం కలిగించే ప్రమాదాన్ని తగ్గించవచ్చు. అంతేకాకుండా సానుకూల సమాచారాన్ని అందించడం వల్ల కార్పొరేట్ సంస్కృతి మరియు పనితీరును మెరుగుపర్చగల సమస్యలను గుర్తించడంలో అది సహకరించవచ్చు.

## ఈ రిపోర్ట్‌లు ఎక్కడికి వెళతాయి? ఎవరు వీటిని ప్రాప్యత చేస్తారు?

భద్రతకు సంబంధించిన సంభావ్య ఉల్లంఘనను నిరోధించటానికి EthicsPoint సురక్షిత సర్వర్‌లో రిపోర్ట్‌లు నేరుగా ప్రవేశపెట్టబడతాయి. EthicsPoint ఈ రిపోర్ట్‌లను ఘటన యొక్క ఉల్లంఘన రకం మరియు స్థానంపై ఆధారపడి రిపోర్ట్‌ను మదింపు చేయడానికి అధికారం ఉన్న కంపెనీలోని ప్రత్యేక వ్యక్తులకు మాత్రమే అందుబాటులో ఉండేలా చేస్తుంది. రిపోర్ట్ గ్రహించే ప్రతి ఒక్క వ్యక్తి అత్యంత రహస్యంగా రిపోర్ట్‌లను భద్రపర్చడంలో శిక్షణ పొంది ఉన్నారు.

## ఎవరైనా నన్ను వాచ్ చేస్తుంటారనడానికి ఈ వ్యవస్థ ఒక ఉదాహరణ కాదా?

EthicsPoint వ్యవస్థ మా సమగ్ర తాత్వికతకు సంబంధించిన సానుకూల అంశంపై కేంద్రీకరిస్తుంది మరియు సురక్షితమైన, భద్రమైన, నైతిక పరమైన పనిస్థలానికి హామీ ఇచ్చేలా చేయడానికి మమ్మల్ని అనుమతిస్తుంది. నైతికపరమైన గందరగోళంపై మార్గదర్శకాలను చూడటానికి, సానుకూల సూచనలు అందించడానికి లేదా ఒక సమస్యను కమ్యూనికేట్ చేయడానికి మీరు ప్రోత్సహించబడతారు. నేటి పనిస్థలంలో సమర్థవంతమైన కమ్యూనికేషన్ సంక్లిష్టంగా ఉంటోంది మరియు ఆ కమ్యూనికేషన్‌ను పొడిగించడానికి ఇది ఒక గొప్ప సాధనం.

సానుకూలమైన రిపోర్టింగ్ వాతావరణాన్ని కొనసాగిస్తూనే మా అనువర్తన విధులను నెరవేర్చడంలో ఒక ఉత్తమ రిపోర్టింగ్ సాధనాన్ని మేము జాగ్రత్తగా ఎంచుకున్నాము.

# భద్రత & గోప్యతను రిపోర్టింగ్ చేస్తోంది

## కంపెనీ కంప్యూటర్ నుంచి నేను పంపిన ఏ రిపోర్ట్ అయినా సర్వర్ లాగ్‌ను సృష్టిస్తుందని, నా PC కనెక్ట్ చేస్తున్న ప్రతి వెబ్-సైట్‌ను అది చూపిస్తుందని, ఈ లాగ్ నన్ను ఒక రిపోర్ట్ ఆర్గనైజర్ గా గుర్తించదని నేను అభిప్రాయపడుతున్నాను.

IP అడ్రస్‌తో కూడిన ఏదైనా అంతర్గత కనెక్షన్‌ను EthicsPoint రూపొందించదు లేదా నిర్వహించదు, కాబట్టి మీ PCకి EthicsPointతో అనుసంధించే ఎలాంటి సమాచారం అందుబాటులో ఉండదు. వాస్తవానికి, EthicsPoint ఒక రిపోర్టర్ గుర్తింపును అన్వేషించకుండా ఉండటానికి ఒప్పందపూర్వకంగానే నిబద్ధత కలిగి ఉంది.

మీరు పనిచేస్తున్న PCలో రిపోర్ట్ చేయడానికి మీరు అసౌకర్యంగా భావిస్తున్నట్లయితే, మా పని స్థలానికి బయట ఒక PCని ఉపయోగించే ఐచ్చికం కూడా మీకు ఉంది (ఇంటర్నెట్ కేఫ్‌లో, మిత్రుడి ఇంటిలో గుర్తించినది వగైరా.) EthicsPoint ద్వారా వెబ్ సైట్‌ను సురక్షితంగా ఉంచండి. పని గంటల్లో 12% కంటే తక్కువ రిపోర్ట్‌లే రూపొందించబడు తున్నాయని EthicsPoint యొక్క డేటా చూపిస్తున్నందున, చాలామంది వ్యక్తులు దీన్ని ఎంచుకుంటున్నారు.

## నేను ఇంటినుంచి ఒక రిపోర్ట్‌ను పంపగలనా మరియు ఇప్పటికీ నేనెవరో తెలియకుండా ఉండగలనా?

ఇంటి నుంచి, పొరుగింటి కంప్యూటర్ నుంచి లేదా ఏదైనా ఇంటర్నెట్ పోర్టల్ నుంచి పంపిన రిపోర్ట్ సురక్షితంగా, పేరులేకుండా ఉంటుంది. ఇంటర్నెట్ పోర్టల్ ఒక సందర్శకుడిని స్క్రీన్ పేరు ద్వారా ఎన్నటికీ గుర్తించలేదు మరియు EthicsPoint సిస్టమ్ ఇంటర్నెట్ చిరునామాలను తొలగిస్తుంది కనుక, పంపినవారి పేరు లేకుండా ఉంచడం పూర్తిగా నిర్వహించబడుతుంది. పైగా, రిపోర్టర్ యొక్క గుర్తింపును వెతకగూడదని EthicsPoint ఒప్పందపూర్వకంగానే అంగీకరించింది.

## నేను అందించే సమాచారం వల్ల EthicsPoint తప్పకుండా నా గుర్తింపును వెల్లడిస్తుందని భయపడుతున్నాను. అలా జరగదని మీరు నాకు ఎలా నమ్మకం ఇవ్వగలరు?

EthicsPoint సిస్టమ్ మీ పేరులేనితనాన్ని రక్షించడానికే రూపొందించబడింది. అయితే, మీరు పేరు లేకుండానే కొనసాగాలని భావిస్తున్నట్లయితే, మీరు –ఒక రిపోర్టింగ్ పార్టీగా – రిపోర్ట్ బాడీ మీ గుర్తింపును ప్రమాదవశాత్తు కూడా వెల్లడించకుండా మీరు జాగ్రత్త వహించాలి. ఉదాహరణకు, "జాన్ స్మిత్‌కు పక్కన ఉన్న నా క్యూబ్..." లేదా "నా 33 ఏళ్ల...".

## టెలిఫోన్ టోల్-ఫ్రీ హాట్ లైన్ విశ్వసనీయమైనదేనా మరియు అది పేరులేకుండా ఉందా?

అవును ఇంటర్నెట్ ఆధారిత రిపోర్ట్‌లో మీరు అందించిన అదే సమాచారాన్ని అందించాలని మిమ్మల్ని అడుగుతారు మరియు ఒక ఇంటర్వ్యూయర్ మీ స్పందనను EthicsPoint వెబ్‌సైట్‌లో టైప్ చేస్తారు. ఈ రిపోర్ట్‌లు అదే భద్రతను కలిగి ఉన్నాయి మరియు డెలివరీ సమయంలో వాటికి గోప్యతా పద్ధతులు వర్తించబడ్డాయి.

## నేను నా రిపోర్ట్‌తో గుర్తించబడాలని భావిస్తున్నట్లయితే ఎలా సాధ్యం?

మీరు కోరుకుంటున్నట్లయితే మిమ్మల్ని మీరు గుర్తించేందుకు రిపోర్ట్‌లో ఒక సెక్షన్ ఉంది.

# చిట్కాలు & ఉత్తమ ఆచరణలు

## కొంతమంది వ్యక్తులు అనైతిక ప్రవర్తనలో మునిగి ఉన్నారని నాకు తెలుసు, కానీ అది నన్ను దెబ్బతీయదు. దాన్ని నేను ఎందుకు రిపోర్ట్ చేయాలి?

మా కంపెనీ నైతిక ప్రవర్తనను ప్రోత్సహించాలని ఎంచుకుంది. ఏ స్థాయిలో అయినా అనైతిక ప్రవర్తన అంతిమంగా కంపెనీని, మీతో సహా దాని మొత్తం ఉద్యోగులను దెబ్బతీస్తుంది. ప్రమాదరహితంగా కనిపించే నైతిక లోపం కూడా ఆరోగ్యంగా ఉన్న కంపెనీపై ఎంత విధ్వంసకర ప్రభావం చూపుతుందో చూడటానికి ఇటీవలి కార్పొరేట్ కుంభకోణాల్లో ఏం జరిగిందో మీరు గమనించవలసి ఉంటుంది. కాబట్టి, దుష్ప్రవర్తన లేదా నైతిక ఉల్లంఘనలు వంటి ఏవైనా ఉదంతాలు మీకు తెలిసినట్లయితే, దాని గురించి రిపోర్ట్ చేయడం మీయొక్క మరియు మీ సహ కార్మికుల యొక్క విధిగా భావించాలి.

## నేను గమనించిందీ లేక విన్నదీ కంపెనీ పాలసీకి ఉల్లంఘన అనీ లేక అనైతిక ప్రవర్తనతో కూడుకున్నదీ అని నాకు స్పష్టం కాకపోవచ్చు కానీ అది సరైనది అని మాత్రం నాకు కనిపించడం లేదు. నేను ఏం చేయాలి?

రిపోర్ట్‌ను ఫైల్ చేయండి. మీ రిపోర్ట్‌ను సిద్ధపర్చి, ఫైల్ చేయడంలో EthicsPoint మీకు తోడ్పడుతుంది, కాబట్టి దాన్ని సరైనవిధంగా అర్థం చేసుకోవచ్చు. మీకు స్పష్టత లేనందున ఒక అనైతిక ప్రవర్తనను తనిఖీ చేయకుండా వదిలేయడం కంటే ప్రమాదరహితంగా మారే పరిస్థితిని కూడా మీరు రిపోర్ట్ చేయడమే మంచిది.

## ఉల్లంఘనలో నా బాస్ లేదా ఇతర మేనేజర్ల పాత్ర ఉంటే ఏం చేయాలి వారు రిపోర్ట్‌ను పొంది దాన్ని దాచిపెట్టడానికి ప్రయత్నించరా?

వివాదంలో చిక్కుకున్న పార్టీలు తమ పేర్లు ఉన్న రిపోర్ట్‌లను చూడటానికి అనుమతి ఇవ్వని విధంగా, వారికి వాటిని తెలిపే వీలు లేనివిధంగా EthicsPoint సిస్టమ్ మరియు రిపోర్ట్ పంపిణీ రూపొందించబడినాయి.

## నేను రిపోర్ట్ ఫైల్ చేశాక ఆ ఘటన గురించిన ముఖ్యమైన విషయాన్ని గుర్తుతెచ్చుకుంటే ఏం చేయాలి? లేదా నా రిపోర్ట్‌కు సంబంధించి కంపెనీ నన్ను మరిన్ని ప్రశ్నలు అడిగితే ఏం చేయాలి?

EthicsPoint వెబ్‌సైట్‌లో లేదా EthicsPoint కాల్ సెంటర్ ద్వారా మీరు రిపోర్ట్‌ను ఫైల్ చేసినప్పుడు, మీరు ఒక ప్రత్యేకమైన యూజర్ పేరును అందుకుంటారు మరియు ఒక పాస్‌వర్డ్ ఎంచుకోవాలని మిమ్మల్ని కోరతారు కూడా. ఇంటర్నెట్ లేక టెలిఫోన్ ద్వారా మీరు మళ్లీ EthicsPoint సిస్టమ్‌కు తిరిగి చేరుకోగలరు మరియు కంపెనీ ప్రతినిధి పొందుపర్చిన ప్రశ్నలకు మరింత వివరమైన లేదా సమాధానం జత చేయడానికి ఒరిజనల్ రిపోర్ట్‌ను మీరు చూడవచ్చు మరియు బహిరంగ సమస్యల పరిష్కారంలో సాయపడే తదుపరి సమాచారాన్ని కూడా జోడించవచ్చు. కంపెనీ ప్రశ్నలకు సమాధానం ఇవ్వడానికి గాను చెప్పిన సమయంలో మీరు సైట్‌కి చేరుకోవాలని మేము నొక్కి సూచిస్తున్నాము. మీరు మరియు కంపెనీ ఇప్పుడు

సందర్భాలను గుర్తుపట్టకపోవడమే కాకుండా, ఎంత సంక్లిష్టమైనా సరే వాటిని పరిష్కరించే ఒక “పేరులేని సంభాషణ” లోకి ప్రవేశించారు,

## రిపోర్ట్‌లపై ఈ సమయానుగుణమైన వాకబులు మొదటిదానిలాగే సురక్షితంగా ఉంటాయా?

EthicsPoint కరెస్పాండెన్స్ మొత్తం ప్రారంభ రిపోర్ట్ లాగే పటిష్ఠ గోప్యతలో ఉంచబడుతుంది మరియు అది అనామక ఛత్రం కిందే ఉంటూ కొనసాగుతుంది.

## ఇంటర్నెట్‌కు నాకు ప్రాప్యత లేనట్లయితే నేను ఇప్పటికీ రిపోర్ట్ ఫైల్ చేయగలనా?

ఇంటర్నెట్‌ను ప్రాప్యత చేసే ఏ కంప్యూటర్ నుంచయినా మీరు EthicsPoint రిపోర్ట్‌ను ఫైల్ చేయవచ్చు. మీరు ఇంటినుంచి ఫైల్ చేయవచ్చు. పబ్లిక్ లైబ్రరీతోపాటు అనేక పబ్లిక్ ప్రదేశాలు ఇంటర్నెట్ కంప్యూటర్లను కలిగి ఉంటాయి. మీరు కంప్యూటర్‌కు ప్రాప్యత లేకున్నా, దాన్ని ఉపయోగించడంలో ఆసౌకర్యంగా ఉంటున్నట్లయితే రోజుకు 24 గంటలూ, సంవత్సరంలో 365 రోజులూ అందుబాటులో ఉండే EthicsPoint టోల్-ఫ్రీ హాట్‌లైన్‌కు కాల్ చేయవచ్చు.